# 1 దినవృత్తాంతములు 19వ అధ్యాయము

1 ఇదియైన తరువాత అమ్మోనీయుల రాజైన నాహాషు చనిపోగా అతని కుమారుడు అతనికి మారుగా
రాజాయెను. 2 అప్పుడు దావీదు – హానూను తండ్రియైన నాహాషు నా యెడల దయ చూపించెను గనుక నేను
అతని కుమారుని యెడల దయచూపెదని యనుకొని, అతని తండ్రి నిమిత్తము అతని పరామర్శించుటకు దూతలను
పంపెను. దావీదు సేవకులు హానూనును పరామర్శించుటకై అమ్మోనీయుల దేశమునకు వచ్చినప్పుడు 3
అమ్మోనీయుల యధిపతులు హానూనుతో – నిన్ను పరామర్శించుటకై నీ యొద్దకు దావీదు దూతలను పంపుట నీ
తండ్రిని ఘనపరచుటకే అని నీవనుకొను చున్నావా? దేశమును తరచిచూచి దాని నాశనము చేయుటకేగదా
అతని సేవకులు నీయొద్దకు వచ్చియునానరు అని మనవి చేయగా 4 హానూను దావీదు సేవకులను పట్టుకొని,
వారిని గొరిగించి, వారి వస్త్రములు పిరుదులు దిగకుండునట్లు నడిమికి కత్తిరించి వారిని పంపివేసెను. 5 ఆ
మనుష్యులు ఇంటికి వచ్చుచుండగా కొందరు వచ్చి వారిని గూర్చిన వార్త దావీదునకు తెలియజేసిరి; వారు బహు
లజ్జాక్రాంతులై యుండిరి గనుక వారికి ఎదురుగా మనుష్యులను పంపి – మీ గడ్డములు పెరుగుదనుక మీరు
యెరికోలో ఉండి తరువాత రండని రాజువారికి వర్తమానమంపెను. 6 అమ్మోనీయులు దావీదునకు తమయందు
అసహ్యము పుట్టించితిమని తెలిసికొనినప్పుడు హానూనును అమ్మోనీయులును అరామ్నహరయీము నుండియు,
సిరియా మయకానుండియు సోబానుండియు రథములను గుఱ్ఱపు రౌతులను రెండువేల మణుగుల వెండి ఇచ్చి
బాడిగెకు కుదుర్చుకొనిరి. 7 ముప్పది రెండు వేల రథములతో వచ్చునట్లు జీతమిచ్చి మయకారాజును అతని
జనులును కుదుర్చుకొనిరి; వీరు వచ్చి మేదెబా ముందరితట్టున దిగిరి, అమ్మోనీయులు తమ తమ పట్టణములలో
నుండి కూడుకొని యుద్ధము చేయుటకు వచ్చిరి. 8 దావీదు ఈ సంగతి విని యోవాబును సైన్యములోని
పరాక్రమశాలుల నందరిని పంపెను. 9 అమ్మోనీయులు బయలుదేరి పట్టణపు గవిని యొద్ద యుద్ధపంక్తులు
తీర్చిరి, వచ్చిన రాజులు ప్రత్యేకముగా బయట భూమిలో యుద్ధమునకు సిద్ధముగా నిలిచిరి. 10 తాను రెండు
సైన్యముల మధ్యను చిక్కుబడియుండటు చూచి, యోవాబు ఇశ్రాయేలీయులలోని శ్రేష్ఠులలో పరాక్రమశాలులను
ఏర్పరచుకొని, సిరయనులకు ఎదురుగా వారిని పంక్తులు తీర్చి, 11 కడమ జనులను అమ్మోనీయులకు ఎదురుగా
వ్యూహపరచి, తన సహోదరుడైన అబీషైకి అప్పగించి యిట్లనెను 12 సిరియనుల బలమునకు నేను నిలువ
లేకపోయిన యెడల నీవు నాకు సహాయము చేయవలెను, అమ్మోనీయుల బలమునకు నీవు నిలువలేకపోయిన
యెడల నేను నీకు సహాయము చేయుదును. 13 ధైర్యము కలిగి యుండుము, మనము మన జనుల నిమిత్తమును
మన దేవుని పట్టణముల నిమిత్తమును ధీరత్వము చూపుదము; యెహోవా తన దృష్టికి ఏది మంచిదో దాని
చేయునుగాక. 14 ఆ ప్రకారము యోవాబును అతనితో కూడనున్న జనములను సిరియనులతో యుద్ధము కలుపుటకై
చేరపోగా వారు నిలువలేక అతని యెదుటనుండి తిరిగి పారిపోయిరి. 15 సిరియనులు తిరిగి పారిపోవుట
అమ్మోనీయులు చూచినప్పుడు వారును అతని సహోదరుడైన అబీషైముందర నిలువలేక తిరిగి పారిపోయి పట్టణములో
చొచ్చిరి, యోవాబు మరలి యెరూషలేమునకు వచ్చెను. 16 తాము ఇశ్రాయేలీయుల చేతిలో ఓడిపోతిమని సిరియనులు
తెలిసికొనినప్పుడు వారు దూతలను పంపి, యేటి ఆవలి సిరియనులను పిలిపించుకొనిరి, హదరెజెరు యొక్క

సైన్యాధిపతియైన షోపకు వారికి  నాయకుడాయెను17 దావీదు ఆ సంగతి తెలిసికొని ఇశ్రాయేలీయులనందరిని
సమకూర్చి యొర్దాను దాటి వారికి ఎదురుపడి వారియెదుట సైన్యములను వ్యూహపరచెను, దావీదు సిరియనులకు
ఎదురుగా సైన్యములను పంక్తులు  తీర్చినప్పుడు వారు అతనితో యుద్ధము చేసిరి. 18 అయితే సిరియనులు
ఇశ్రాయేలీయుల యెదుట నిలువక తిరిగి పారిపోయిరి; దావీదు సిరియనులలో ఏడువేల రథికులను నలుబదివేల
కాల్బలమును హతముచేసి సైన్యాధిపతియైన షోపకును  చంపివేసెను. 19 తాము ఇశ్రాయేలీయుల చేతిలో
ఓడిపోతిమని హదరెజెరు యొక్క సేవకులు తెలిసికొనినప్పుడు వారు దావీదుతో సమాధానపడి అతనికి సేవకులైరి.
అంతటి నుండి సిరియనులు అమ్మోనీయులకు సహాయము చేయుటకు మనస్సులేక యుండిరి.

# 1 Chronicles 19

1 Now it came to pass after this, that Nahash the king of the children of Ammon died, and his son reigned in his stead.

2 And David said, I will shew kindness unto Hanun the son of Nahash, because his father shewed kindness to me. And David sent messengers to comfort him concerning his father. So the servants of David came into the land of the children of Ammon to Hanun, to comfort him.

3 But the princes of the children of Ammon said to Hanun, Thinkest thou that David doth honour thy father, that he hath sent comforters unto thee? are not his servants come unto thee for to search, and to overthrow, and to spy out the land?

4 Wherefore Hanun took David’s servants, and shaved them, and cut off their garments in the midst hard by their buttocks, and sent them away.

5 Then there went certain, and told David how the men were served. And he sent to meet them: for the men were greatly ashamed. And the king said, Tarry at Jericho until your beards be grown, and then return.

6 And when the children of Ammon saw that they had made themselves odious to David, Hanun and the children of Ammon sent a thousand talents of silver to hire them chariots and horsemen out of Mesopotamia, and out of Syriamaachah, and out of Zobah.

7 So they hired thirty and two thousand chariots, and the king of Maachah and his people; who came and pitched before Medeba. And the children of Ammon gathered themselves together from their cities, and came to battle.

8 And when David heard of it, he sent Joab, and all the host of the mighty men.

9 And the children of Ammon came out, and put the battle in array before the gate of the city: and the kings that were come were by themselves in the field.

10Now when Joab saw that the battle was set against him before and behind, he chose out of all the choice of Israel, and put them in array against the Syrians.

11And the rest of the people he delivered unto the hand of Abishai his brother, and they set themselves in array against the children of Ammon.

12And he said, If the Syrians be too strong for me, then thou shalt help me: but if the children of Ammon be too strong for thee, then I will help thee.

13Be of good courage, and let us behave ourselves valiantly for our people, and for the cities of our God: and let the LORD do that which is good in his sight.

14So Joab and the people that were with him drew nigh before the Syrians unto the battle; and they fled before him.

15And when the children of Ammon saw that the Syrians were fled, they likewise fled before Abishai his brother, and entered into the city. Then Joab came to Jerusalem.

16And when the Syrians saw that they were put to the worse before Israel, they sent messengers, and drew forth the Syrians that were beyond the river: and Shophach the captain of the host of Hadarezer went before them.

17And it was told David; and he gathered all Israel, and passed over Jordan, and came upon them, and set the battle in array against them. So when David had put the battle in array against the Syrians, they fought with him.

18But the Syrians fled before Israel; and David slew of the Syrians seven thousand men which fought in chariots, and forty thousand footmen, and killed Shophach the captain of the host.

19And when the servants of Hadarezer saw that they were put to the worse before Israel, they made peace with David, and became his servants: neither would the Syrians help the children of Ammon any more.